# భారీ కుంభకోణం

- భారీ కుంభకోణాన్ని బయటపెట్టిన కేటీఆర్
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల భారీ కుంభకోణం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణ
- అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే భారీ భూకుంభకోణం
- సీఎం బామ్మర్ది సృజన్‌రెడ్డి కంపెనీకి అర్హతలు లేకున్నా వేలకోట్ల విలువైన పనులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** మొత్తం తెలంగాణలో రేవంత్ అవినీతి కుటుంబ కథా చిత్రం నడుస్తుంది ఈరోజు 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్షాలతో బయటపెడుతున్నం. ఈ 8, 888 కోట్ల రూపాయల భారీ అవినీతికి రేవంత్ రెడ్డి తెర లేపారు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఇంత పెద్ద భారీ కుంభకోణానికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారు తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయి అవకాశం ఉన్నది. ముఖ్యమంత్రి బామ్మర్ది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకున్నా వేలకోట్ల రూపాయలు పనులను కట్టబెట్టారు ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారు పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారు ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీతో జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకి తెరలేపారు 1137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుంది అంట ముఖ్యమంత్రి బావమరిది మాత్రం 80% వెయ్యి కోట్ల పని చేస్తుంది అంటఐ హెచ్ పి అనే కంపెనీ ఈ మేరకు సెబికి సమాచారం ఇచ్చింది ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు ముఖ్యమంత్రి స్వయంగా అధికారుల పైన ఒత్తిడి తీసుకువచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారు ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తేర లేపారు ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7,11,13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణ ఎదుర్కోవాల్సి వస్తుంది రేవంత్ పదవి కొల్పోతారు తన కుటుంబ సభ్యులకు లబ్ధి చేకూరిస్తే ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులు ఇవే చట్టాల కింద సోనియాగాంధీ తన పదవిని కోల్పోయింది 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరి కౌన్సిల్ చైర్పర్సన్ గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం మన పదవిని కోల్పోయింది కర్ణాటక మాజీ సీఎం యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి పదవి కోల్పోయారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారు బావమరిది కళ్ళల్లో సంతోషం కోసం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు తన ఇంట్లో లంకే బిందలు నింపుకోవడం కోసం అక్రమ టెండర్లకు ముఖ్యమంత్రి తెరలేపారు రేవంత్ రెడ్డి అమృత్ టెండర్ల లో పిలిచిన 8888 కోట్ల రూపాయల టెండర్ల వివరాలను ప్రభుత్వం బయట పెట్టడం లేదు ఇండియన్ హ్యూమన్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజి లకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం నేపథ్యంలోనే ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చింది వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్సైట్లో పెట్టడం లేదు టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతాం కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉచితం బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతాం సృజన్ రెడ్డి కంపెనీకి ఉన్న లాభం కేవలం రెండు కోట్లే రెండు కోట్ల కంపెనీ వెయ్యికోట్ల పనులు చేస్తుంది అంట పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ అయిన ఐహెచ్ పి కంపెనీ కేవలం 200 కోట్లు పనిచేస్తుందట బావమరిది కంపెనీకి 1100 కోట్ల పనులు ఇచ్చి జీవోలు ఎందుకు వెబ్సైట్లో పెట్టడం లేదు రేవంత్ రెడ్డి చెప్పాలి రెండు కోట్ల కంపెనీకి వెయ్యి కోట్లు టెండర్ అప్పజెప్పి ఈ విషయాన్ని ఎందుకు రేవంత్ రెడ్డి దాస్తున్నారో చెప్పాలి ఇందులో ముఖ్య మంత్రి ఒత్తిడి మేరకే ఈ టెండర్ల గోల్మాల్ జరిగింది ఈ రాష్ట్రంలో బయటకు సమాచారం రాని అక్రమాలు ఎన్నో ఉన్నాయి అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వం యొక్క పథకం అందుకే ఈ టెండర్లు జరిగిన అభివృద్ధి అక్రమాల పైన నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశాము ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరాము భారతీయ జనతా పార్టీకి ఇద్దరు కేంద్ర మంత్రులు 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం జరిగిన అక్రమాల పైన ఎందుకు మాట్లాడటం లేదు బిజెపి కుమక్కు కాకుంటే పూర్తిస్థాయి ఎంక్వైరీ విచారణకు కేంద్రం ఆదేశించాలి అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలి ఈ విషయంలో కాంగ్రెస్ బిజెపి కుమ్మక్కు కాకుంటే, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకం లో జరుగుతున్న అవినీతిపైన వెంటనే విచారణకు ఆదేశించాలి లేకుంటే రేవంత్ రెడ్డికి కేంద్రంలోని బిజెపి నేతలకు అవినీతితో సంబంధం ఉంది అనుకోవాల్సి వస్తుంది ఈ విషయంలో స్పందించకుంటే మీ కుమ్మక్కు రాజకీయాలు అర్థమవుతాయి.

బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రెడ్డి మాట్లాడిన తర్వాత కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు బిజెపి మౌనం వహించింది కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తనకు నచ్చిన విచారణ సంస్థతో ఈ అంశంలో విచారణ చేయించాలి రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ మధ్యలో ప్రేమ కథ నడుస్తుంది అందుకే బిజెపి ఎంపీ రఘునందన్ రావు, బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్లు ముఖ్యమంత్రి శుద్ధపూస అంటూ మాట్లాడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు

28న రాష్ట్రానికి వస్తున్న రాష్ట్రపతి 2



నవభూమి
హైదరాబాద్
22 సెప్టెంబర్,2024 ఆదివారం | పేజీలు:11
www.epaper.navabhoomi.in

## సామాన్య ప్రజలు సంతోషపడేలా
# పని చేయాలి

- రెవెన్యూ వ్యవస్థలో మార్పు రావాలి
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి రెవెన్యూ వ్యవస్థ పునరుద్దరణ
- సెక్రటేరియెట్ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో లీగల్‌సెల్
- రెవెన్యూ సంఘాల సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** ప్రజాపాలనలో ప్రజలు కేంద్ర బిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయని వాటిని దృష్టిలో పెట్టుకుని సామాన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూ శాఖలోని అధికారులు, సిబ్బంది సమష్టిగా చిత్తశుద్ధితో పని చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖలోని ఐదు సంఘాలతో శనివారం నాడు సచివాలయంలో మంత్రి సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "మీ పని తీరు మరింత మెరుగు పడాలి. గతంలో పని చేసిన విధానం వేరు, ఇప్పుడు వేరు. ఏమైనా ఉంటే పాత వాసనలు పక్కకు పెట్టండి. నిజాయితీ, నిబద్ధతతో పారదర్శకంగా పనిచేయండి. రెవెన్యూ యంత్రాంగం పాజిటివ్ దృక్పథంతో పని చేస్తూ ప్రజల్లో ఒక నమ్మకాన్ని కల్పించాలి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. మాది ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఎవరిమీద వ్యక్తిగత కోపాలు లేవు. మా తపన అంతా ఈ పేద ప్రజానీకానికి మేలు చేయాలన్నదే. రాబోయే రోజుల్లో రెవెన్యూ వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనిపించాలి. ప్రభుత్వానికి రావలసిన ప్రతి రూపాయి రావాల్సిందే, ప్రతి అంగుళం రావాల్సిందే, గజం భూమి కూడా కబ్జాకు గురి కావొద్దు. ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా న్యాయపరంగా గట్టిగా వ్యవహరించాలి. ఈ విషయంలో సరైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి వీలుగా సచివాలయంలోని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో ప్రత్యేకంగా లీగల్ సెల్ ను ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం తగిన ప్రత్యామ్నాయాలు సూచించకుండా వీఆర్ఓ, వీఏఓ వ్యవస్థను రద్దు చేయడం వల్ల, గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థ లేకుండా పోయిందని, ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండేలా రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిత్తల్ పాల్గొన్నారు. తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ శ్రీ వి. లచ్చి రెడ్డి, ట్రెసా అధ్యక్షులు శ్రీ వంగా రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కే. చంద్ర మోహన్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాస్, తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో బదిలీలు అయిన తహసీల్దార్లను పాత స్థానంలోనే కొనసాగించాలని అలాగే ఎమ్మార్వో, ఆర్డీవో పదోన్నతులు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల



పదోన్నతులు, తహసీల్దార్ల ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు, వాహనాల అద్దె బకాయిలు తదితర అంశాలను ఆయా సంఘాల ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రెవెన్యూ చట్టం ముసాయిదాను స్వాగతించారు. అలాగే %జాబూ% కోటా కింద 13 సంవత్సరాల పైబడి సర్వీస్ పూర్తి చేసుకున్న డిప్యూటీ కలెక్టర్లకు క్యాడర్‌ల కన్ఫర్మేషన్ పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ నెల 29వ తేదిన రాష్ట్రంలో ఉన్న ఎమ్మార్వో స్థాయి అధికారులతో, అక్టోబర్ 6వ తేదీన ఆర్డీవోలు, అదనపు కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

# తెలంగాణ భవన్‌లో శనివారం బీఆర్ఎస్‌నేతల సమావేశం

### ఎంపీ వద్దిరాజు హాజరు




**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి–** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రులు మహమూద్ అలీ,వీ.శ్రీనివాస్ గౌడ్,మాజీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,కాలేరు వెంకటేష్, మాగంటి గోపీనాథ్ తదితర ప్రముఖులతో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శనివారం విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు

# రావాల్సిన వాటాను కచ్చితంగా మాకు పంపిణీ చేయాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి–** శనివారం నాడు ఆలేరు శాసనసభ్యులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ,తరుపున మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మన్నే కృష్ణయ్య ఆధ్వర్యంలో లో యాదగిరిగుట్టలో తన నివాసంలో కలిసి మెమొండం ఇవ్వడం జరిగింది ముఖ్య అంశాలు 2014 నుండి 2024 వరకు ఎస్సీ కులాలను కృతజ్ఞతలు చేసి ఎవరు ఎంతమంది ఉన్నారు ఆ డేటా ఆధారంగా రాజ్యాంగబద్ధంగా వాళ్లకు రావాల్సిన వాటాను కచ్చితంగా మాకు పంపిణీ చేయాలి మునుముందు కావాల్సిన మాల ఉపకులాలకు తక్కువ వచ్చిన రాజ్యాంగబలాలు దక్కనిచో విచ్చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు నెరవేరుస్తాము అన్నారు. రాజాపేట మండల కమిటీ, ఆలేరు నియోజకవర్గం భాద్యులు పాల్గొన్నారు.

# తూంకుంట పురపాలక సంఘ పరిధిలో ఏక్ పేడ్ మాకే నామ్ పే




**శామీర్‌పేట, సెప్టెంబర్ 21 (నవభూమి ప్రతినిధి) :** తూంకుంట పురపాలక సంఘ పరిధిలో "స్వచ్ఛ సర్వేక్షణ్" 2024 కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక బృందాల సభ్యులు, పురపాలక సిబ్బంది తో కలిసి "స్వచ్ఛతా హీ సేవా" పై అవగాన ర్యాలి నిర్వహించారు. "ఏక్ పేడ్ మాకే నామ్ పే" కార్యక్రమములో భాగంగా పురపాలక సంఘ పరిధిలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పురపాలక సంఘ కమిషనర్ వెంకట గోపాల్, శానిటరీ ఇన్స్పెక్టర్ రేణుక రాజవెల్లి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కన్నేశ్వర్ రావు, జవాన్లు మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 28న రాష్ట్రానికి వస్తున్న రాష్ట్రపతి పర్యటన



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 , నవభూమి ప్రతినిధి–** ఈ నెల 28వ తేదీన రాష్ట్రానికి వస్తున్న గౌరవ రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. రాష్ట్రానికి తన ఒకరోజు పర్యటన సందర్భంగా, గౌరవ రాష్ట్రపతి ఉదయం నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి హాజరవుతారని ఆమె తెలియజేశారు. అనంతరం సాయంత్రం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను రాష్ట్రపతి ప్రారంభిస్తారు.

శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం ఉండేలా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను కోరారు. అదేవిధంగా, విమానాశ్రయం, రాష్ట్రపతి నిలయం, అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఏర్పాట్లు చేయాలి. గౌరవనీయులైన రాష్ట్రపతి కార్యాలయ అవసరాలకు అనుగుణంగా సహాయక సిబ్బందితో పాటు మహిళా వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా, రాష్ట్రపతి కాన్వాయ్ ఉపయోగించాల్సిన రోడ్ల మరమ్మతులను కంటోన్మెంట్ బోర్డు, %+ఎవీజ% అధికారులతో సమన్వయంతో చేపట్టాలని %=ఒదీ% శాఖకు ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో పాములు పట్టేవారిని అందుబాటులో ఉంచాలని, అలాగే రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో కోతుల బెడద, తేనెటీగలు వంటి వాటి నివారణకు ప్రత్యేక బృందాలను జీహెచ్ఎంసీ సమన్వయంతో ఏర్పాటు చేయాలని అటవీ శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి సందర్శనకు వెళ్లే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖను ఆదేశించారు. డీజీపీ జితేందర్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా, డీజీ ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి, గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ హనుమంత రావు, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సీఎండీ టీఎస్‌పీడీసీఎల్ ముషారఫ్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మల్లన్నసాగర్‌కు రికార్డు స్థాయిలో 21 టీఎంసీల నీరు విడుదల

- ■ ప్రాజెక్ట్‌ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు
- ■ మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరు











**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి–** కెసిఆర్ కట్టించిన మల్లన్న సాగర్ 21 టీఎంసీల నీటితో ఒక సముద్రంలాగా కనిపిస్తుంది. ఈ దృశ్యాన్ని చూసి కడుపు నిండినంత సంతోషం కలిగింది కొంతమంది కాళేశ్వరం ప్రాజెక్ట్ కొట్టుకుపోయిందని, కాళేశ్వరం మునిగిపోయిందనే వాళ్ళకి చెంపపెట్టు లాంటి సమాధానం నిండిన మల్లన్న సాగర్ చెబుతున్నది. లక్ష కోట్లు వృధా అయిందని, కాళేశ్వరం ప్రాజెక్టు పోయిందని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు అబద్ధం అని గలగల పారుతున్న గోదావరి నీళ్ళే సమాధానం చెప్తున్నాయి. కాళేశ్వరం కొట్టుకుపోయి ఉంటే ఈరోజు మల్లన్న సాగర్ లో 21 టి.ఎం.సిల నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయని కాంగ్రెస్ నాయకులను అడుగుతున్నాను? ఎల్లంపల్లి నుంచి లక్ష్మీ బ్యారేజ్ నుంచి అన్నపూర్ణ మ్యారేజ్ నుంచి రంగనాయక సాగర్ నుంచి మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్ దాకా గోదావరి జలాలు ప్రవహిస్తున్నాయంటే అది కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉండడంవల్లే సాధ్యమైంది. మల్లన్న సాగర్ నిండుకుండలా ఉంది అంటే కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగం కాదా అని అడుగుతున్నాను. కాలేశ్వరం ప్రాజెక్టు కింద పండే ప్రతి పంటలో కేసీఆర్ పేరు ఉంది. ప్రతి రైతు గుండెల్లో కేసీఆర్ పేరు నిలబడి ఉంటది. కాలేశ్వరం కొట్టుకుపోయిందనే మూరు?పు ప్రచారాన్ని కాంగ్రెస్ మానుకోవాలి. కెసిఆర్ కట్టించినటువంటి అన్నపూర్ణలో మూడు టిఎంసిలు, రంగనాయక సాగర్ లో మూడు టీఎంసీలు, మల్లన్న సాగర్లో 21 టీఎంసీలు నింపుకున్నాం. కొండపోచమ్మలో పది టీఎంసీల నీళ్లు నింపుకున్నాం అంటే ఇది కేసీఆర్ గారి కృషివల్లే సాధ్యమైంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికి దుష్ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ వి డైవర్షన్ పాలిటిక్స్, మాదేమో రైతులకు నీళ్లు ఇయ్యాలనే తపన. మాది వాటర్ డైవర్షన్, కాంగ్రెస్దేమో అటెన్షన్ డైవర్షన్. 21 టి.ఎం.సిలతో సముద్రాన్ని తలపించే మల్లన్న సాగరే కాళేశ్వరానికి సజీవ సాక్ష్యం. కాంగ్రెస్ నాయకులు మీరు కూడా వచ్చి మల్లన్న సాగర్ లో ఇంత పసుపు కుంకుమ వేసి మీ పాపాన్ని ప్రాయశ్చిత్తం చేసుకోండి. నీళ్లతో మెదక్ జిల్లా, యాదాద్రి జిల్లా, సిద్దిపేట జిల్లాల్లో పంటలు పండడం మీకు ఇష్టం లేదా? రైతుల పొలాలు పండడం మీకు ఇష్టం లేదా? రైతులకు నీళ్లు వచ్చిన సంతోషంతో గోదావరి జలాలకు పసుపు కుంకుమ వేసి దండం పెట్టుకుందామని వచ్చాం. దాన్ని కూడా మీరు అడ్డుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గం. మల్లన్న సాగర్ లో మొదటిసారి 21 టీఎంసీ నీళ్లు నిండడం చూసి చాలా సంతోషంగా ఉంది. మల్లన్న సాగర్ పూర్తయింది. కాలువలు కూడా 90% పూర్తయ్యాయి. మిగతా పది శాతం పిల్ల కాలువలను పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. యాసంగి పంటకు బ్రహ్మాండంగా మూడు నాలుగు జిల్లాలకు నీళ్లు రాబోతున్నాయి. రేవంత్ రెడ్డి హైదరాబాదుకు మంచినీళ్లు తీసుకపోతా, మూసికి నీళ్లు తీసుకుపోతా అని అంటున్నాడంటే అందుకు కేసీఆర్ గారు కట్టించిన కాలేశ్వరం మల్లన్న సాగరే దిక్కు అయింది కదా. మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తీసుకెళ్లి మూసిని శుభ్రం చేస్తా అంటున్నాడు రేవంత్ రెడ్డి. హైదరాబాదుకు తాగునీరు మల్లన్న సాగర్ నుంచి అందిస్తామని ముఖ్యమంత్రి చెప్తున్నాడు కాలేశ్వరం ప్రాజెక్టు లేకపోతే ఎట్ల సాధ్యమవుతుంది. అది మల్లన్న సాగర్ కాలేశ్వరం వల్లే సాధ్యమైతున్నది అన్న విషయాన్ని కాంగ్రెస్ గుర్తుంచుకోవాలి. ఎన్నికల ముందు అబద్ధాలు ప్రచారం చేశారు. లక్ష కోట్లు వృధా అయ్యాయని సర్వం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేశారు. అయిందే 93,000 కోట్ల ఖర్చు అయితే లక్ష కోట్లు వృధా అయ్యాయని విష ప్రచారం చేశారు. 93 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుంది.? ఇంకా అబద్దాలను నమ్మి అబద్దాలను ప్రచారం చేసేవాళ్లు మల్లన్న సాగర్ కొచ్చి చూడండి. పోయినసారి ఆగస్టు నెలలో చేప పిల్లలు వేసాం. ఈసారి సెప్టెంబర్ చివరికి వచ్చినా ఇప్పటివరకు చేప పిల్లలు పంపిణీ చేయలేదు. కెసిఆర్ పుణ్యమా అని చెరువులు మంచిగైనాయి. నదులను ప్రాజెక్టులతో అనుసంధానం చేసిండు కేసీఆర్. కాలం కాకపోయినా ప్రాజెక్టుతో చెరువులు నింపుకునే అవకాశాన్ని కేసీఆర్ గారు ఇచ్చారు. అన్ని చెరువులు నిండుకుండలా ఉన్నాయి. ఎప్పటిలోగా చేప పిల్లల పంపిణీ చేస్తారో ప్రభుత్వం చెప్పాలి. అన్ని చెరువుల్లో, ప్రాజెక్టుల్లో రొయ్యలు, చేపలు వేసి బెస్త, ముదిరాజ్ సోదరులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం

# స్వచ్ఛత హీ సేవలో ప్రజలు భాగస్వాములు కావాలి

## మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి




**నాగారం, సెప్టెంబర్ 21,(నవభూమి న్యూస్):** నాగారం పురపాలక సంఘ పరిధిలోని 18వ వార్డు,6వ వార్డులలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం నాగారం పురపాలక సంఘ కార్యాలయం నుండి వికాస్ నగర్,హనుమాన్ టెంపుల్ రోడ్లను స్వచ్ఛందంగా రోడ్లను ఉర్చడంతోపాటు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ప్రజలు తాము నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. నాగారం పట్టణ వీధుల్లోని ప్రతి షాపు వాళ్ళు, ఇంటి వాళ్ళు చెత్తను పారేయకుండా డోర్ టు డోర్ వచ్చే చెత్త ఆటో వారికి ముక్కు బడిగా ఆటో లో వేయవలసిందిగా పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీలో చేపడుతున్న పరిసరాల పరిశుభ్రతకు ప్రజలందరూ తమవంతు సహకారాన్ని అందించి నాగారం పట్టణ అభివృద్ధికి, పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్,6వ వార్డు కౌన్సిలర్ కౌకుంట్ల అనంతరెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాగార మున్సిపల్ ప్రజలతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**నాగారం, సెప్టెంబర్ 21,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపల్ తెలంగాణ టిడిపి ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం కొండ జంగారెడ్డి ఆధ్వర్యంలో జగన్ దిష్టి బొమ్మ తగలబెట్టి నిరసనలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల్లో హిందువులు అందరు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారికి, భక్తులకు, హిందువులకు, జంతువుల కొవ్వుతో తయారు చేసిన కల్తీ నెయ్యిని ఉపయోగించి తిరుమల లడ్డు ప్రసాదం తయారు చేయటం దారుణమని, హిందువులు పవిత్రంగా భావించే తిరుమల ప్రసాదాన్ని ఈ విధంగా కలుషితం చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ధర్మ రెడ్డి, వై.వి. సుబ్బారెడ్డి లను అదే కల్తీ నెయ్యిలో ముంచి నడి రోడ్డు మీద తగలబెడితే కానీ హిందువుల ఆగ్రహం చల్లా రాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ సీనియర్ లీడర్ కొండ జంగారెడ్డి, ఉమా శంకర్ గౌడ్, రంగారావు, పుచ్చకాయల కోటేశ్వరరావు బ్రహ్మం చౌదరి, వెంకటరెడ్డి,సుదర్శన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ సిడిపిఓ ప్రాజెక్టు స్థాయిలో సమావేశం

**పాల్వంచ సెప్టెంబర్ 21నవభూమి ప్రతినిధి:** పట్టణ సిడిపిఓ ప్రాజెక్టు స్థాయిలో శనివారం మీటింగ్ నిర్వహించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారం గురించి ప్రదర్శన నిర్వహించి పోషణ మేళా కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ స్థాయిలో గ్రూప్ యాక్టివిటీస్ న్యూ కర్యులం పై అంగన్వాడి సెంటర్స్ లో ఎలా నిర్వహించాలో టీచర్స్ కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోషణ మాసం ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేసి, పోషణ ప్రతిజ్ఞ చేయంచారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఏపీఎం లు, రాంబాబు, అనురాధ, పాల్వంచ ప్రాజెక్ట్ సూపర్వైజర్స్, పోషణ అభియాన్ టీం, ఐసిపిఎస్ టీం ,టీచర్స్ పాల్గొన్నారు.

# నాగారంలో బిజెపి ప్రాథమిక సభ్యత కార్యక్రమం

■ ఎంపీ ఈటెల రాజేందర్





**నాగారం, సెప్టెంబర్ 21,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి యువతకు మార్గదర్శకులైన ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. బిజెపి ప్రాథమిక సభ్యత కార్యక్రమం ద్వారా సభ్యత్వం పొందడం గర్వంగా ఉందని తెల్పుతూ ఈ కార్యక్రమం ద్వారా బిజెపి సభ్యత్వం పొందండి వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వండి అంటూ పేర్కొన్నారు. అనంతరం మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ చేతిలమీదగా సభ్యత్వాన్ని స్వీకరించిన నాగారం మున్సిపల్ బిజెపి సీనియర్ నాయకులు జూపల్లి నరేష్. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లాల తిరుమలరెడ్డి, శ్యాంసుందర్ శర్మ, మునుగంటి సురేష్, మున్సిపల్ అధ్యక్షులు వేణు, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీ, సూర్య, శేఖర్ రెడ్డి, రవీందర్, నక్క కిషోర్, సురేందర్, జంగారెడ్డి, పోతన శెట్టి వెంకటేశ్వరరావు, కొర్ర వెంకటేశ్వరావు, అక్కల సురేష్, జిల్లా నాయకులు, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు, బిజెపి కుటుంబ సభ్యులు, స్థానిక బిజెపి ప్రజలు, సాంభూతిపరులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఉషోదయ కాలనీలో అభివృద్ధి పనులకు రు.64 లక్షలు మంజూరు

■ మాజీ కూన శ్రీశైలం గౌడ్,





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:(నవభూమి ప్రతినిధి)** గాజులరామరం డివిజన్ లోని ఉషోదయ కాలనీలో వాటర్ వర్క్స్ సిబ్బంది అండర్ డ్రైనేజి లైన్ వేయడంతో... అక్కడి మెయిన్ రోడ్ ను తవ్వి వదిలేశారు. దీనితో స్థానికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండటంతో..ఈ విషయాన్ని ఉషోదయ కాలనీ వాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, దృష్టికి తీసుకెళ్లారు. కూన శ్రీశైలం గౌడ్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి. ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీధర్ బాబు జోనల్ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ప్రభుత్వం తరపున సిసి రోడ్ నిర్మాణానికి 64 లక్షలు మంజూరు చేసింది. ప్రస్తుత కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే సమస్యలను పట్టించుకోకుండా పాలనను గాలికి వదిలేశారని కాలనీ వాసులు మండిపడ్డారు. నియోజకవర్గంలో పనులు జరగకుండా అడ్డుపడుతున్న ఎమ్మెల్యే... ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా చూస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 64 లక్షలు మంజూరు కావడం పట్ల కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ కాలనీ ప్రధాన కార్యదర్శి సతీష్ బాబు , కాలనీ ప్రజలు వెంకటరెడ్డి , టీవీ శ్రీను , మల్లారెడ్డి , బాల్ రెడ్డి , గురుప్రసాద్ , రషీద్ బేగ్ , లాల్ మాము , కృష్ణారెడ్డి , బుచ్చిరెడ్డి , విజయ్ కుమార్ , ఎల్లా గౌడ్ , రవీందర్ రెడ్డి పలువురు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని పథకాలను అమలు

■ కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం 6 గారెంటీలల్లో భాగంగా 500 కి ఎల్పిజి సిలిండర్ మహాలక్ష్మి పథకం ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ ప్రభుత్వ సరఫరా చౌక ధరల దుకాణములో మహాలక్ష్మి పథక లబ్దిదారులకు 500రూ. కి ఎల్పిజి పత్రాన్ని అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డికి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు , పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసారు . రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పేదల కోసం మరిన్ని పథకాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తుందని అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శంకర్, అశోక్, యాదయ్య, జితేందర్ రెడ్డి పాల్గొన్నారు

## తెలంగాణ సాధనకు, బీసీల అభ్యున్నతికి జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ బాపూజీ





**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ సాధించటానికి, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి తన జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన కీర్తిశేషులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూ జీ 12వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పిస్తున్నాం. ఒక గాంధేయవాదిగా విలువల కు కట్టుబడి, ఎన్నో పోరాటాలు సలిపిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూ జీ. ఆయన జీవిత చరిత్ర నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. తెలంగాణ తొలి దశ, మలిదశ పోరాటంలో వారితో పాటు క్రియాశీలకంగా పాల్గొనే అవకాశం నాకు దొరికింది. వ్యక్తిగతంగా ఎన్నో సందర్భాల్లో వారితో కలిసి మాట్లాడినప్పుడు వారి ద్వారా ఎంతో నేర్చుకోవడం జరిగింది. కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా ఉండి ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ తన మంత్రి పదవికి రాజీనామా చేసి , ఆ తర్వాత ఎటువంటి పదవులను ఆశించకుండా తెలంగాణ గురించి, వెనుకబడిన వర్గాల గురించి పోరాడిన వ్యక్తి. తెలంగాణ ఏర్పాటు ఆయన జీవితకాలంలో జరగకపోయినా వారి ఆశయాలను నెరవేర్చుకునే విధంగా, తెలంగాణను తీర్చి దిద్దుకునే విధంగా, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి జరిగేలా అందరం కలిసి ప్రయత్నం చేయడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి

## తెలంగాణ భవన్‌లో బాపూజీకి నివాళి



**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,కాలేరు వెంకటేష్,మాగంటి గోపీనాథ్ తదితర ప్రముఖులతో కలిసి స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా శనివారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ ప్రముఖులు పూలదండలు వేసి, పూలు జల్లి శ్రద్ధాంజలి ఘటించారు. న్యాయవాదిగా, మంత్రిగా,పోరాటయోధుడిగా తెలంగాణ సమాజానికి,బడుగు బలహీన వర్గాలకు బాపూజీ చేసిన సేవల్ని ప్రస్తుతించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్,రావుల చంద్రశేఖరరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్,బాల్క సుమన్,బొల్లం మల్లయ్య యాదవ్,నోముల భగత్,బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్,జూలూరు గౌరీశంకర్,చిరుమళ్ల రాకేష్, గజ్జెల నగేష్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,ఉపేంద్రాచారి,దూదిమెట్ల బాలరాజ్ యాదవ్,గోసుల శ్రీనివాస్ యాదవ్ తదితర ప్రముఖులు బాపూజీ చిత్రపటానికి పూలు జల్లి నివాళులర్పించారు

# సీడ్ బాల్స్ మట్టి ముద్దల తయారీ

**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:** వాసవి క్లబ్ వనిత ప్రశాంత్ నగర్ క్లబ్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ విత్తనాలను మట్టి ముద్దలలో నాటడం వీటి ప్రత్యేకత అడవులలో వృక్షాలు అంతరించిపోతున్న తరుణంలో వీటిని కృత్రిమంగా అడవులలో చల్లడం అక్టోబర్ రెండవ తారీకు గాంధీ జయంతి సందర్భంగా మా క్లబ్ నుండి 5000 నుండి 10000 వరకు విత్తనాలను నాటాలని ఉద్దేశంతోటి ఈ కార్యక్రమాన్ని చేపట్టాము విత్తనాలు వేప చింత మర్రి రావి తాటి ఈత చెట్టు తంగేడు కుంకుడు నేరేడు మునగా జామ సపోటా సింధూర అశోక కొబ్బరి విత్తనాలను అడవులలో చల్లడానికి శ్రీకారం చుట్టాము అంతరించిపోతున్న వృక్షాలను మళ్లీ పునరుద్ధరించడం కోసం ఈ కార్యక్రమం చేపట్టుతున్నాము ప్రతి ఒక్కరికి జీవము ఆక్సిజన్ వృక్షాల ద్వారానే మనము స్వీకరిస్తున్నాము అంతరించిపోతున్న అడవులు మళ్లీ విస్తరింప చేయాలని దృఢ సంకల్పంతో చేపట్టానము ఈ కార్యక్రమము ఆర్ సి జి నరసింహా గుప్తా వైస్ గవర్నర్ అల్లాడి పరమేశ్వర్ సహకారంతో చేపట్టాము కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ రావికంటి సత్య శ్రీ సెక్రటరీ రుద్రంగి విజయ ట్రెజరర్ మంచి సవిత వైస్ ప్రెసిడెంట్ చందుపట్ల జ్యోతి జాయింట్ సెక్రెటరీ బుక్క భవాని



ప్రశాంతి నగర్ క్లబ్ సభ్యులు విట్టా సాయి మోహన్ తదితరులు పాల్గొన్నారు

# నిజాంపేట్‌లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన, బిజెపి నాయకులు

- పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ భారత్ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చేపట్టాలి
- బిజెపి మేడ్చల్ జిల్లా అర్బన్ అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి









**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21(నవభూమి ప్రతినిధి)** పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అమెరికా విదేశీ గడ్డపై భారత దేశ రాజ్యాంగాన్ని, సార్వభౌమాధికారాన్ని ప్రతిష్టను బంగపర్చనందుకు నిరసనగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట హనుమాన్ టెంపుల్ దగ్గర నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి అర్బన్ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార పార్టీ ప్రతినిధి దాసి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా బిజెపి మేడ్చల్ జిల్లా అర్బన్ కన్వీనర్ మల్లారెడ్డి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు . అనంతరం నిజాంపేట హనుమాన్ టెంపుల్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.. వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారతదేశ ప్రతిష్టను, దెబ్బతీశాడన్నారు. విదేశాలలో అసభ్యకరంగా మాట్లాడడం చాలా సిగ్గుచేటు అని వెంటనే రాహుల్ గాంధీ భారతదేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని. లేని పక్షంలో రాబోయో కాలంలో ప్రజలే రాహుల్ గాంధీకి బుద్ధి చెప్తారన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు,డ డాక్టర్ డాక్టర్ మాల్లారెడ్డి,, బిజెపి రాష్ట్ర ఎస్సీ మెర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు మాట్లాడుతు.మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ ఉంటే కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి అభివృద్ధి కనపడకపోవడం దురదృష్టకరమన్నారు. 57 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో భారతదేశాన్ని అభివృద్ధి చేయకుండా భ్రష్టు పట్టించారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని గతంలో విదేశాలకు ఏ ప్రధానమంత్రి పోయిన వెనక సీటులో ఉండేవారని ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్కడికిపోయినా తల ఎత్తుకొని ప్రధమ స్థానంలో ఉంటున్నారని తెలిపారు. ప్రపంచంలోని ప్రతి దేశం భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాక కోసం ఎదురుచూస్తున్నారన్నారు. అలాంటి నరేంద్ర మోడీని, భారతదేశం లో రాజ్యాంగాన్ని విదేశాలలో నిందించడం రాహుల్ గాంధీకి సరికాదన్నారు. భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని.. అవసరాన్ని బట్టి రిజర్వేషన్ల రద్దు చేస్తామని రాహుల్ గాంధీ మాట్లాడడం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ విస్పష్టమైన వైఖరిని తెలియజేస్తుందని.. రిజర్వేషన్ల అమలు కాంగ్రెస్ పార్టీకి ససిమరా ఇష్టం లేదని.. రిజర్వేషన్లు పై వ్యతిరేకంగా మాట్లాడిన రాహుల్ గాంధీ వెంటనే బేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణ తెలియజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నిజాంపేట బాచుపల్లి అధ్యక్షులు బిక్షపతి యాదవ్, ప్రసాద్ రాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా అధికార ప్రతినిధి,స్వచ్ భా రత్ కన్వీనర్ శిల్పారెడ్డి, నిజాంపేట్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, కౌశిక్, అంజి, కొంకిరాము, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులు

■ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటీఐ/ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆయా కోర్సులకు అవసరమైన సిలబస్ రూపకల్పనకు ఓ కమిటీని నియమించి, నిపుణులు, విద్యావేత్తలు సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక, ఉపాధి కల్పన శాఖ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్త పడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు క్రమం తప్పకుండా చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో ఐటీఐ/ఏటీసీ లేని శాసనసభ నియోజకవర్గాలను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ/ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ/ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు..

## చిన్నారుల్లో పౌష్టికాహార లోపం రాకుండా జాగ్రత్తలు -ఛైర్మెన్ చంద్రారెడ్డి



**నాగారం సెప్టెంబర్ 21,(నవభూమి న్యూస్):** చిన్నారుల్లో పౌష్టికాహార లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ నాగారం మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి పోషణ మాసం సందర్భంగా తేది: 01.09.2024 నుండి 30.09.2024 వరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం నాగారంలోని 18వ వార్డు ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశంలోని చిన్నారుల్లో, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహార లోపం లేకుండా ఉండటానికి పోషణ్ అభయన్ అనే కార్యక్రమం ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. ఈ పథకం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా 7గురు మంది గర్భిణీ స్త్రీలకు ఛైర్మన్ చంద్రా రెడ్డి ఒక్కొక్కరికి రూ.1000/- చొప్పున ఇచ్చి సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీడీపీఓ శారద, మున్సిపల్ మేనేజర్ చంద్ర శేఖర్, కౌన్సిలర్స్ హరిబాబు, శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్స్, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన దివ్యాంగుల స్దలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

### దివ్యాంగుల స్థలాన్ని అమ్మేసిన బిఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సూరారం 60గజాల కాలనీలో దివ్యాంగులైనా కాసీరామ్,లక్ష్మీ మృతీ చెందారు. వీరికి ఎవ్వరు వాసులు లేక పోవడంతో టీఆర్ఎస్ నాయకులు కన్నేసీ అమ్మేశారు. ఈ విషయం తెలుసుకున్న సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మర్వో రెహమాన్ ను కలిసి,దివ్యాంగుల స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని వినతి పత్రం అందజేశారు

## వెన్నెల నగర్ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి

### మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా, వంటావార్పు

### సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్

**కొత్తగూడెం సెప్టెంబర్ 21 నవభూమి ప్రతినిధి:** మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డుల్లోనే నిరుపేదలకు 75 గజాల చొప్పున ప్రభుత్వం స్థలం ఇచ్చింది ప్రజా ప్రతినిధులు అధికారులు ఆ స్థలం అప్పగించి వదిలేశారని సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. వెన్నెల నగర్ సమస్యలు పరిష్కరించాలని లబ్ధిదార్లతో కలసి మున్సిపాలిటీ ముందు ధర్నా నిర్వహించి, వంటవార్పు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నీటి సమస్య, విద్యుత్ సమస్య తక్షణమే పరిష్కరించాలని,ఒకే విడతలోని అందరికీ ఎలాంటి కండిషన్ లేకుండా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయడం కోసం పాలకవర్గంలో తీర్మానం చేయాలని ప్రజా ప్రతినిధులు అధికారులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే దశల వారి కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు

# శేరిలింగంపల్లిలో ఎన్నికల అధికారుల తనిఖీలు

■ ఓటర్ల జాబితా సవరణపై వివరాల సేకరణ

■ తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ బి.చెన్నయ్య



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 21:** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కొనసాగుతున్న ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారులు శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో తనిఖీలు చేశారు. ఉదయం 10:30 గంటలకు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్, శేరిలింగంపల్లి సర్కిల్-20 డిప్యూటీ కమీషనర్ పి.ముకుంద్ రెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్లతో ప్రత్యేక అధికారులు సమీక్ష చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సారాంశ సవరణ (ఎస్-ఎస్ఆర్-2025)పై బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ఇంటింటికి తిరిగి వివరాలు తెలుసుకొని సవరణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్లు అయిన డిప్యూటీ కలెక్టర్ బి.చెన్నయ్య, డిప్యూటీ తహాశీల్దార్ షహరాజ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో బీఎల్ఓలు సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం గడువులోగా సర్వే పూర్తి చేయాలని ప్రత్యేక అధికారులు సూచించారు. పోలింగ్ స్టేషన్ నెం.42 పరిధిలోని నల్లగండ్లలో గల లక్ష్మీ విహార్, పోలింగ్ స్టేషన్ నెం.66 పరిధిలోని తారానగర్, పోలింగ్ స్టేషన్ నెం.63 పరిధిలోని చందానగర్, పోలింగ్ స్టేషన్ నెం.129, 132 పరిధిలోని మదీనగూడ, పోలింగ్ స్టేషన్ నెం.479, 482 పరిధిలోని ఎల్లమ్మబండ ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులు చెన్నయ్య, షహరాజ్ తనిఖీ చేశారు. ఇంటింటికి సర్వే కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఈఆర్ఓ, శేరిలింగంపల్లి సర్కిల్-20 డిప్యూటీ కమీషనర్ పి.ముకుంద్ రెడ్డి, ఏఈఆర్ఓ, శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ కె.వెంకారెడ్డి, ఏఈఆర్ఓ, చందానగర్ సర్కిల్-21 డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి, ఏఈఆర్ఓ బి.ప్రేమ్ కుమార్ (శేరిలింగంపల్లి సర్కిల్-20), ఏఈఆర్ఓ వహీద్ అలీ (కూకట్ పల్లి సర్కిల్-24), డిప్యూటీ తహశిల్దార్ అవినాష్, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అన్ని సర్కిళ్ల ఏఎంసీలు, వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, బీఎల్ఓ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మాధవరం కాలనీలో గణేశునికి

# ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ

■ పూజలకు హాజరైన బీసీ నేతలు





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21 , (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి మాధవరం కాలనీ ఏ బ్లాక్ రోడ్ నెంబర్ 2లోని శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్, యూత్ ఆధ్వర్యంలో నెలకొన్న విఘ్నేశ్వరుని శోభయాత్రకి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి ఛైర్మన్ అరకెపూడి గాంధీ, తెలంగాణ ప్రదీప్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ ఛైర్మన్ తూము వినయ్ కుమార్ తో పాటు జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ లు పాల్గొని శోభయాత్రను ప్రారంభించారు. ఈ సందర్బంగా డప్పుల వాయిద్యాలతో, కోలాటం ఆటలతో, భక్తి పార్వశంతో వినాయక నిమర్జనం ఊరేగింపు మహోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మోహన్ గౌడ్, రవిందర్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, ఇబ్రహీం, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు

# పీఏసీ చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే సత్యం

### ఎమ్మెల్యే గాంధీకి శాలువ, పుష్పగుచ్ఛంతో సత్కారం



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 21:** ప్రజా పద్దుల సంఘం చైర్మన్ గా నియమితులైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం మర్యాదపూర్వకంగా కలిశారు. వివేకానంద నగర్ కాలనీలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్ గాంధీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో సిపిఎం శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి చల్లా శోభన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.మోహన్ గౌడ్, గుర్రపు రవీందర్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాశీనాథ్ యాదవ్, ఎండి ఇబ్రహీం, అనిల్, తదితరులు ఉన్నారు.

# శేరిలింగంపల్లిలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు

### బీజేపీ సభ్యత్వ ప్రముఖ్ తోపుగొండ మహిపాల్ రెడ్డి



**శేరిలింగంపల్లి- నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 21:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ సభ్యత్వ ప్రముఖ్ తోపుగొండ మహిపాల్ రెడ్డి అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ ఎం.రవికుమార్ యాదవ్ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఒక సామాన్య కార్యకర్త జాతీయ నాయకునిగా ఎదగాలంటే ఒక్క బిజెపిలోనే సాధ్యమని, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ ఒక ఉదాహరణ అని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత పెద్ద సంఖ్యలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ అసెంబ్లీ పరిధిలోని ఏ సమస్యనైనా వెంటనే పరిష్కరిస్తున్నారని తెలియజేశారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలో వున్న అన్ని డివిజన్లలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ పరిధిలో రెండు లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పనిచేస్తున్నామని సభ్యత్వ ప్రముఖ్ తోపుగొండ మహిపాల్ రెడ్డి తెలిపారు.

# వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరు అరెస్టు

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21 , (నవభూమి ప్రతినిధి) :** వ్యభిచారం కేసులో ఇద్దరిని అరెస్టు చేసిన సంఘటన అల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అల్లాపూర్‌లోని గాయత్రినగర్‌లో ఓ ఫ్లాట్లో ఇద్దరు వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం అల్లాపూర్ పోలీసులు ఆ ఫ్లాటు పై దాడి చేశారు.

ఈ దాడి లో వ్యభిచారం నిర్వహిస్తున్న వంశీకృష్ణ (29), అల్లు పార్వతి, విటుడు మహంకాళీ సాయి కిరణ్ లను అదుపులోకి తీసుకుని వారి నుంచి ఐదు మొబైల్ ఫోన్లను, రెండు ల్యాప్ టాప్‌లతో పాటు రూ.6280 ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకున్న అల్లాపూర్ పోలీసులను కూకట్ పల్లి ఎసిపి శ్రీనివాస్ రావు అభినందించారు.

# అవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ పిల్లి రాంచందర్

- అభినందనలు తెలిపిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



**హైదరాబాద్,సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లి రామచందర్ 2024 సంవత్సరానికి గాను తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ప్రకటించిన గ్లోబల్ పీస్ అవార్డును శనివారం అందుకున్నారు. అవార్డు గ్రహీత రాంచందర్ గత 30 ఏళ్లకు పైగా జర్నలిజంలో కొనసాగుతూ, ప్రజా సమస్యలను పత్రిక ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పొలిటికల్ సైన్స్ లో మాస్టర్ డిగ్రీ సాధించిన పిల్లి రామచందర్ శనివారం ఉదయం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రకటించిన ఈ అవార్డును శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ చేతుల మీదుగా అందుకున్నారు. ప్రస్తుతం ఆయన సాక్షి దినపత్రిక పాతబస్తీ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. కేవలం వార్తా సేకరణ లోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొంటున్న ఆయన పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాలు, పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తూ పలువురి ప్రశంసలు పొందుతున్నారు. అంతే కాకుండా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ లో సీనియర్ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. హైదరాబాద్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ అఫీషియల్ సభ్యులుగా కొనసాగుతున్నారు. జిల్లా కలెక్టర్ చైర్మన్గా పనిచేసే ఈ అక్రిడిటేషన్ కమిటీలో సీనియర్ జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పలు అవార్డులు, ప్రశంసలు అందుకున్న పిల్లి రామచందర్ కు ఈసారి గ్లోబల్ పీస్ అవార్డు లభించింది. గ్లోబల్ పీస్ అవార్డు అందుకున్న పిల్లి రాంచందర్ కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అభినందనలు తెలిపారు.

# రికార్డు ధర పలికిన జేఆర్ ఫ్రెండ్స్ గణనాథుడి లడ్డు

- వేలం పాటలో రూ. 7 లక్షలకు కైవసం చేసుకున్న లక్కరాజు ప్రశాంత్
- పట్నంలో అట్టహాసంగా గణనాథుని నిమజ్జనం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేలు రంగారెడ్డి, రాకేష్ రెడ్డి







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (నవభూమి ప్రతినిధి):** నవరాత్రుల సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో జేఆర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని లడ్డు వేలం పాటలో రికార్డు స్థాయి ధర పలికింది. 13 రోజుల పూజల అనంతరం శుక్రవారం రాత్రి వినాయకుని నిమజ్జన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడి శోభాయాత్ర సందర్భంగా ఎంతో పవిత్రమైన గణనాథుడి లడ్డుని వేలం పాటలో అత్యధికంగా రూ. 7 లక్షల రూపాయలకు లక్కరాజు ప్రశాంత్ కుమార్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుడి లడ్డు పొందే అవకాశం తనకు రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. వేలంలో ధరను లెక్కచేయకుండా లడ్డూను దైవ భక్తితో స్వీకరించానని పేర్కొన్నారు. మరో లడ్డూను రూ. 3.65 లక్షలకు కొత్త గణేష్ గౌడ్ వేలం పాటలో దక్కించుకున్నారు. కాగా 13 రోజుల పాటు లక్ష్మీ గణపతి హోమాలు, పూజలతో పాటు భజన పాటల పోటీలు, రామాయణం, భగవద్గీత వ్యాసరచన పోటీలు, తెలుగు పద్యాల విజేతలకు బహుమతులు ప్రదాన చేశారు. తెలంగాణ ఫోక్ సింగర్ తేజు ప్రియా, ఉషారాణి, క్లెమెంట్ ఆంటోనీ మరియు బాలీవుడ్ సింగర్స్ తమ ఆటపాటలతో శోభయాత్రలో భక్తులను కనువిందు చేశారు. ఈ శోభ యాత్రలో సిగ్నేచర్ స్టూడియోస్, హోటల్స్ చైర్మన్ మహేందర్, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, కౌన్సిలర్లు జూనియర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను అమలు చేయాలి

**గుండాల సెప్టెంబర్ 21 నవభూమి:** నాలుగు లేబర్ కోడులు మూడు నేర చట్టాల సవరణ రద్దు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలకై అసంఘటిత రంగ కార్మికులక సమస్యల పరిష్కారంకై శనివారం గుండాల మండలం కాచనపల్లి గ్రామ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు యనగంటి రమేష్ మాట్లాడుతూ బిజెపి మోదీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసింది. స్వదేశీ జాతీయత దేశభక్తి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ఆస్తులను సహజ వనరులను ఖనిజ సంపదను సంస్థలకు అమ్మి వారి ఆస్తులు సంపదను పెంచింది. కేంద్రం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి బొగ్గు గనులతో సహా అన్ని రకాల గనులను వేలంపాటలను పెట్టి ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి వలసవాద చట్టాలను సవరించి పౌరులకు స్వేచ్ఛ సత్వరం న్యాయం చేస్తామని మూడు నేర చట్టాలను సవరించి 1 జులై 2024 నుండి అమలు చేస్తున్నది. ఈ నేరచట్టాలలో 90 శాతం యథాతథంగా ఉంచి పేరు మార్చి సెక్షన్లు మార్చింది. వలసవాద చట్టాల కంటే మరింత ప్రమాదంగా స్వరాధికారాలుగా పోలీస్ యంత్రాంగానికి ఇచ్చింది పౌరుల సంఘాల ప్రశ్నించే గొంతుకల పార్టీలపై ఉక్కు పాదం మోపి అణచివేసే విధంగా ఈ చట్టాలను సవరించింది. ప్రభుత్వ రంగ సంస్థలలో పర్మినెంట్ కార్మికులను తగ్గించి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను నియమిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం లేదు కనీస వేతనం అమలు జరగడం లేదు. ఇతర చట్టబద్ధ హక్కులు లేవు.

## కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ గణేశుని పూజలకు హాజరైన బండి రమేష్





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21 , (నవభూమి ప్రతినిధి) :** గణేష్ ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కెపిహెచ్ బి కాలనీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. గత 15 రోజులుగా ఇక్కడ ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు, మహిళలచే కుంకుమ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భారీ ఊరేగింపు అనంతరం గణేశుని నిమజ్జనానికి తరలించారు ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పుష్ప రెడ్డి, మైఖేల్, అరవింద్ రెడ్డి, ఫణికుమార్, రేష్మ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బండి రమేష్‌ను కలిసిన కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21 , (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కి నూతనంగా ఎన్నికైన సభ్యులు శనివారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కి నూతన ఛైర్మెన్ గా బాలానగర్ కు చెందిన కొండకింది పుష్పా రెడ్డి, వైస్ చైర్మన్ గా కైత్లాపూర్ కు చెందిన ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఆయనను కలిసి నియామకానికి కృషి చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, తూము సంతోష్, కుక్కల రమేష్, శివ చౌదరి, బచ్చుమల్లి తదితరులు పాల్గొన్నారు

# సక్రమంగా ఉపాధి హామీ పనుల నిర్వహణ

- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి టికె అనిల్ కుమార్
- రాయపోల్‌లో ఉపాధి హామీ పనుల పరిశీలన





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్ర స్థాయిలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల నిర్వహణ సక్రమంగా ఉన్నదని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు కార్యదర్శి టికె అనిల్ కుమార్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనిత రామచందర్ తో కలిసి శనివారం పరిశీలించారు. పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలతో కాసేపు ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిరంతరం పనులు కొనసాగింపు, వేతనాల చెల్లింపు వివరాలను కూలీలు ఆయనకు వివరించారు. రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు పటిష్టంగా అమలు జరుగుతున్న విధానం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా రాయపోల్ అటవీ ప్రాంతంలో మొక్కలు నాటి, ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ప్రత్యేక కమిషనర్ షఫీ ఉల్లా, జాయింట్ కమిషనర్ నరసింహులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఏపీడిలు సక్రియ నాయక్, చరణ్ గౌతమ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ మురళి, కృష్ణమూర్తి, అంబేద్ ఖాన్, ఎంపీడీవో వెంకటమ్మ, ఏపీఓ బి తిరుపతి చారిలు పాల్గొన్నారు.

# గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్‌కు అభినందనల వెల్లువ

- మధుసూదన్ రెడ్డిని సన్మానించిన పట్నం కాంగ్రెస్ నేతలు





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (నవభూమి ప్రతినిధి):** గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డికి అభినందనలు వెలువెత్తుతున్నాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన ఆయన శనివారం స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డిని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో సన్మానించి అభినందనలు తెలిపారు. మధుసూదన్ రెడ్డికి అభినందనలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సొప్పరి రవికుమార్, కాంగ్రెస్ సేవా దిల్ మున్సిపల్ అధ్యక్షులు జమల్ పూర్ శ్యామ్ లాల్, నాయకులు కప్పరి రాజ్ కుమార్ లు ఉన్నారు.

# పోరాటాలే సమస్యలకు పరిష్కారం

- ఆరోగ్య మిత్రుల సమ్మె విజయోత్సవ సభలో సిఐటియు

**పాల్వంచ సెప్టెంబర్ 21నవభూమి ప్రతినిధి:** రాజీవ్ ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్యం మిత్రుల వేతనాల పెంపుదల, ఉద్యోగ భద్రత కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన సమ్మె విజయవంతమైందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి తెలిపారు. సమ్మె విజయవంతమైన సందర్భంగా శనివారం సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వం, ఆరోగ్య మిత్రుల క్యాడర్ మార్పుకు అంగీకరించి వారి కేడర్ ను డిఇఓ డేటా ఎంట్రీ ఆపరేటర్ గా మార్పు చేయటానికి అంగీకరించిందని, ప్రస్తుతం 15,600 ఉన్న వేతనాన్ని 19,500కు పెంచటానికి అంగీకరించిందని తెలిపారు. ఈ సమ్మె వల్ల 3,900 వేతనాలు పెరిగాయని, సమ్మె కాలానికి వేతనం చెల్లించడంతోపాటు, పీఏపీఎస్ఐ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అంగీకరించిందని వివరించారు. సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని ఆరోగ్య మిత్రుల సమ్మె నిరూపించిందని కే బ్రహ్మాచారి పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేసిందని, ఆరోగ్య మిత్రులందరికి క్యాడర్ మార్పు చేసిన విధంగానే, ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని సిఐటియు కోరినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నాయకత్వంలో ఐక్యంగా పోరాటం చేసి విజయం సాధించిన కార్మికులకు అభినందనలు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగానే ఉద్యోగ భద్రత కరువైందని అయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక లేబర్ కోడ్లు అమలు అయితే కార్మిక హక్కులు మరింత హరించి బడతాయని తెలిపారు. ప్రైవేటీకరణ కాంట్రాక్టు కర్ణ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం ద్వారానే హక్కులు రక్షించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మడకం సిరమప్ప రాము, కృష్ణ, లకావత్ కృష్ణ, ఝాన్సీ, ముంతాజ్, షరీఫ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టిటిడికి పాల ఉత్పత్తులు అందించడానికి సిద్ధం: పశు సంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి



హైదరాబాద్, సెప్టెంబర్ 21 , నవభూమి ప్రతినిధి- తెలంగాణ పశు సంవర్ధక శాఖకు చెందిన విజయ డైరీ సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ వారికి సమర్పించే నైవేద్యాల కోసం స్వచ్ఛమైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్ తెలిపారు. ఈ మేరకు ఆయన టిటిడి కార్యనిర్వహణ అధికారి జె.శ్యామలరావు కు శనివారం లేఖ ద్వారా ప్రభుత్వ ప్రతిపాధనను తెలియజేశారు. దేశ వ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తుల రంగంలో తెంలగాణ విజయ డైరీ సంస్థ ప్రసిద్ధి చెందినదని, వినియోగదారులకు విలువైన, నాణ్యమైన ఉత్పత్తులను సరఫరా చేసిన చరిత్రను కలిగి ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. విజయ డైరీ ఉత్పత్తులలో నాణ్యతను నిర్ధారించడంతో పాటు, లక్షలాది మంది పాల రైతుల జీవనోపాధికి సంస్థ తోడ్పడుతుందని ఆయన తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి అధిక నాణ్యత గల నెయ్యి, ఇతర పాల ఉత్పత్తుల అవసరాలన్నింటినీ తీర్చడానికి విజయ డైరీ సంస్థ సన్నద్ధతను తెలియజేశారు. విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అయినందున సరఫరాల స్వచ్ఛత, నాణ్యత, ధరల విషయంలో పూర్తి పారదర్శకంగా ఉంటుందని ఆయన తెలిపారు. దేవస్థానానికి, భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్ కార్యనిర్వహణ అధికారి జె.శ్యామలరావు కు రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# మూసీని టూరిజం కేంద్రంగా

## అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక: మంత్రి పొన్నం





హైదరాబాద్, సెప్టెంబర్ 21 , నవభూమి ప్రతినిధి- మూసీని టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హైదరాబాద్ నగరాన్ని కొత్త ఇన్నోవేటేడ్ కార్యక్రమంగా తీసుకుని ముందుకు వెళ్తుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు మూసి ప్రక్షాళన మూసి పునః నిర్మాణం భవిష్యత్ ప్రణాళికలతో పోతున్నామని మంత్రి తెలిపారు. మలక్పేట నియోజకవర్గం సైదాబాద్ మండలంలోని పిల్లిగుడిసెలులో నిర్మాణమైన డబుల్ బెడ్ రూం ఇళ్లు, వనస్థలిపురంలోని ఇళ్లను మంత్రి పరిశీలించారు

# షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు దగ్ధం

**బూర్గంపాడు సెప్టెంబర్ 21 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని భక్తులు నగర్ గ్రామంలో కరెంటు షార్ట్ సర్క్యూట్ వల్ల సోడా వెంకటేశ్వర్లు అనే గిరిజనుడి ఇల్లు మొత్తం అగ్నికి ఆహుతి అయింది. కరెంటు సార్ట్సర్క్యూటివ్ వల్ల ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లు మొత్తం మంటలు ..

## కార్మిక, ఉపాధి శాఖ అధికారులతో

# సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ గా మారుస్తున్న నేపథ్యంలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని సూచించిన సీఎం. ప్రస్తుత ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా సిలబస్ ను అప్ గ్రేడ్ చేయాలన్న సీఎం. సిలబస్ మార్పుకు కమిటీని నియమించి నిపుణుల సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశం. అవసరమైతే స్కిల్ యూనివర్సిటీ సహకారం తీసుకోవాలన్న సీఎం. పాలిటెక్నిక్ కళాశాలల్లో కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్న సీఎం. ఐటీఐలు లేని అసెంబ్లీ నియోజకవర్గాలను గుర్తించి రిపోర్ట్ సమర్పించాలని అధికారులకు ఆదేశం. 100 నియోజకవర్గాల్లో ఐటీఐ/ఏటీసీలు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశం. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ/ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ఆదేశం




# మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలు అందరికీ ఆదర్శనీయం

- **నివాళులు అర్పించిన కెడ్రాయ్ బి. రాజశేఖర్ రెడ్డి, రెక్టార్ డాక్టర్ కే విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్టర్ కె వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహారెడ్డిలు**
- **హైదరాబాద్ క్రెడాయ్ అధ్యక్షులు వి.రాజశేఖర్ రెడ్డి**





**కూకట్పల్లి, సెప్టెంబర్ 21, (నవభూమి ప్రతినిధి) :** భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలు అందరికీ ఆదర్శం కావాలని హైదరాబాద్ క్రెడాయ్ అధ్యక్షులు వి.రాజశేఖర్ రెడ్డి అన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగం, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా శనివారం జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ, హైదరాబాద్‌లో ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు జేఎన్టీయూ హెచ్ రెక్టార్ డా. కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు, జేఎన్టీయూ హెచ్ యుసీఈ ఎస్టీహెచ్ ప్రిన్సిపాల్ డా. జి. వి. నరసింహా రెడ్డి, మెటీ ఇంజనీరింగ్ %ండ% కన్సల్టెన్సీ ప్రైవేటు లిమిటెడ్ డైరెక్టర్ ఈఆర్ సీఎ, ప్రసాద్, సివిల్ ఇంజినీరింగ్ హెడ్ డా. బి. డీన్ కుమార్ లు ముఖ్య అతిథులు పాల్గొని మాట్లాడుతూ..కష్టపడి చదివి విజయాలను సాధించడానికి విద్యార్థులు పట్టుదలగా ఉండాలన్నారు. విశ్వేశ్వరయ్య రూపకల్పన చేసిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు, ఆయన చేసిన సేవలు ఆదర్శమన్నారు. విద్యార్థులు కూడా ఇంజినీరింగ్ విజయాల్లో అగ్రగాములుగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌పై చేసిన ఆరోపణలు అసత్యం

- **పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** కేటిఆర్ .. సీఎం రేవంత్ పై చేసిన ఆరోపణలు అసత్యం అమృత్ పథకం కింద 8,888 కోట్ల అవినీతి జరిగిందని బురద జల్లుతున్నారు పిల్లి శాపనార్థాలు మానుకోవాలి కేటిఆర్ పై చట్ట రీత్యా చర్యలు తప్పవు sept 20,2023 .. గత ప్రభుత్వం టెండర్లు పిలిచింది నిజం కాదా? నవంబర్ 29, 2023 %...% తెల్లవారితే పోలింగ్ .. ఎన్నికల కోడ్ ఉన్నా.. నాటి 3,515 కోట్ల ప్రైజ్ బిడ్ లను ఓపెన్ చేసింది మూడు కంపెనీలకు నాటి ప్రభుత్వం ఇచ్చింది plr, ఏపీ పెద్దిరెడ్డి కంపని... yûTl˜ŸT- jv గజ కంపెనీలకు ..3.99 శాతం ఎక్సెస్ తో ఇచ్చింది నాటి ప్రభుత్వం ఆ టెండర్లను పాత ssr రేట్ల తోనే మా ప్రభుత్వం టెండర్ల పిలిచింది Jv, సోదా కంపనీ ,Am లకు గతం కంటే 54 కోట్లు తక్కువ టెండర్లు ఇచ్చాం సృజన్ .. రేవంత్ రెడ్డి స్వంత బావమ్మర్ది కాదు కేటిఆర్ కు సృజన్ తో దగ్గర .. brs మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడు సృజన్ పాలమూరు రంగారెడ్డిలో%రా% పాకేజీ 7 .. 2300 కోట్ల పని ఇచ్చింది కెసిఆర్ ప్రభుత్వం కూదా.? కాంగ్రెస్ నుండి ఉపేందర్ brs కు వెళ్లినందుకు. సృజన్ కాంట్రాక్ట్ యిచ్చింది నిజం ఏ కంపనీ నీని బెదిరించలేదు.. ప్రభుత్వం , సీఎం పై గుడ్డ కాల్చి మీద వేస్తున్నారు%రా% మంచిది కాదు మీకంటే తక్కువకు టెండర్లు ఇస్తే.. మీకు వచ్చిన కేటిఆర్‌కు పొంగులేటి సవాల్ ఆరోపణలు నిరూపిస్తే నేను మంత్రి పదవి రాజీనామా చేస్తా, కేటిఆర్ చెబుతున్న 8,888 కోట్లు పచ్చి అబద్ధం కేటిఆర్ వి పచ్చి అబద్దాలు. 3,516 కొట్లు మాత్రమే..టెండర్లు ఇస్తే..8,888 కోట్లుగా ప్రచారం చేస్తున్నారు లేదంటే.. కేటిఆర్.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి రేపు ఎక్కడికి రావాలో. టైమ్




చెప్పులి.మీది నీజమైతే అక్కడే నేను రాజీనామా చేస్తా, కేటిఆర్ పగటి కలలు కంటున్నారు, మీ చంకలో ఉండే ఉపేందర్ రెడ్డి అల్లుడు సృజన్ కేటిఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడవద్దు, చిత్తశుద్ధి ఉంటే.. కేటిఆర్ నా ఛాలెంజ్.. నిరూపించిన గంటలో నేను రాజీనామా చేస్తా కెటిఆర్ ..మిడిమిడి జ్ఞానంతో సీఎం,మంత్రులు, ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలి మిషన్ భగీరథ తో 34 వేలకోట్ల ను కొల్లగొట్టింది %ఎతీం% ప్రభుత్వం కేటిఆర్ .. సిద్ధంగా ఉండు.. తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది ప్రతిపక్షంగా ఆధారాలతో ఆట్లాడాలి.. తప్పుంటే ప్రశ్నించాలి... పదేళ్ల అబద్దాలతో మోసం చేశారు. నేను రాజకీయాలకు రాక ముందే కాంట్రాక్టర్, నేను ఎవరికి భయపడను. నా పనులపై మాట్లాడటాని కి ఎప్పుడైనా సిద్ధం ఓపెన్ టెండర్లు పిలిచింది ప్రభుత్వం క్వాలిఫై కంపెనీలకు ప్రభుత్వం టెండర్ లు ఇచ్చింది.. దీనిలో దాపరికం ఏమీ లేదు

# మల్కాజిగిరిలో బిజెపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్

### సావిత్రి అనే మహిళకు స్వయంగా సభ్యత్వం అందజేసిన ఈటల

### బిజెపి నేత వి రాంబాబును సన్మానించిన ఎంపీ



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని శివపురి కాలనీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ బిజెపి దివంగత సీనియర్ నేత నాలికల అశోక్ కుమార్ ఇంటికి వెళ్లి ఆయన సతీమణి నాలికల సావిత్రి కి పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరి లో బిజెపి సభ్యత్వాలకు విశేషమైన ఆదరణ లభిస్తుందని అన్నారు. తెలంగాణలో బిజెపి రోజురోజుకు బలవంతమైన శక్తిగా ఆవిర్భవిస్తోందని ప్రజలందరూ కూడా బిజెపి వైపు చూడడం శుభ సూచికగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు వి రాంబాబు ను శాలువ తో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో బిజెపి మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ డి ఎన్ వెంకటేష్, వి రాంబాబు, శ్రీకాంత్, నందు, వేణు యాదవ్, రవి పాల్గొన్నారు.

# జేఎన్‌టియు వర్సిటీ ఉద్యోగి తేజావత్ సురేష్ కుమార్‌కు ఘన నివాళి





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ యూనివర్సిటీ పరీక్షా విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న తేజావత్ సురేష్ కుమార్ శనివారం ఆకస్మిక మృతి చెందారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ హెచ్లో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి యూనివర్సిటీ పరీక్షా విభాగాది పతి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి వారికి సాయం చేసే గుణం ఉన్నవాడని, అందరితో కలసి మెలసి ఉండే వాడని అన్నారు. చిన్న వయసులో మృతి చెందడం చాలా భాధకరమన్నారు. అతని ఆత్మకు శాంతి చేకూర్చి, అతని కుటుంబానికి మనోధైర్యం కలిగించాలని కోరారు.

## గడ్డిఅన్నారం మార్కెట్ చైర్మన్‌గా

# చిలుక మధుసూదన్ రెడ్డి నియామకం

- మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు లను కలిసిన నూతన పాలకవర్గం
- ఎమ్మెల్యే మల్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన మధుసూదన్ రెడ్డి







**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 21 (నవభూమి ప్రతినిధి):** గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామానికి చెందిన చిలుక మధుసూదన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ఏపీసీ సెక్రెటరీ ఎం రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించినందుకు గాను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిలను శనివారం తమ కార్యాలయాల్లో పాలకవర్గ సభ్యులతో పాటు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు రైతులకు చేరవేసేందుకు మార్కెట్ కమిటీ తరఫున తమవంతు కృషి చేస్తామని అన్నారు. మార్కెట్ కమిటీని లాభాల బాటలో నడిపించి రాష్ట్రంలోనే ఉత్తమ మార్కెట్ కమిటీగా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. చిన్న వయస్సులోనే తనకు ఈ పదవి లభించడం భాద్యతగా భావిస్తున్నట్లు, ఇక నుంచి మరింత ఉత్సాహంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సీహెచ్ బాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు జైపాల్ రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, బండి మధుసూదన్ రావు, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ మాజీ విద్యార్థిని కుమారి కసుబా

# నిహారిక అసాధారణ విజయం

### ఉస్మానియా వర్శిటీలోనే స్టేట్ టాపర్






**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్సుఖ్‌నగర్ బ్రాంచ్ కు చెందిన మా మాజీ విద్యార్థిని కుమారి కసుబా నిహారిక అసాధారణ విజయాన్ని సాధించారు. ప్రీ-నర్సరీ నుండి పదవ తరగతి వరకు మా పాఠశాలలో చదువుకుని, SSCలో 10 GPA సాధించిన నిహారిక ఉస్మానియా యూనివర్సిటీ బి.కాం స్టేట్ టాపర్ గా నిలిచి 10 GPA సాధించడం మా అందరికీ గర్వకారణం. ఈ విజయం గురించి మాట్లాడుతూ, నిహారిక గారు తమ ప్రియతమ చైర్మన్ విద్యా రత్న లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారికి లోటస్ విద్యా విధానం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. లోటస్ ఫెసిలిటేటర్స్ అందించిన ఉత్తమ విద్యకు మరియు నేటి సమాజానికి స్వతంత్ర నాయకులను తయారు చేయడంలో భాగమయ్యారని ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్మన్ విద్యా రత్న లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి , డైరెక్టర్ మంజుల రాణి , వైస్ ప్రిన్సిపల్ మాధవి , ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి, ఈ విజయాన్ని సంబరంగా జరుపుకుంటూ నిహారిక గారికి అభినందనలు తెలుపుతున్నాము. లోటస్ ల్యాప్ పాఠశాల విద్యార్థులు కేవలం **SSC**లోనే కాకుండా, ఉన్నత విద్య కెరీర్ అభివృద్ధిలో అగ్రగాములుగా ఉంటారు. మా పాఠశాల విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తమ కుటుంబాలకు ఆధారపడని నాయకులుగా తీర్చిదిద్దడం మాకు ప్రాముఖ్యత. నిహారికవిజయం ఈ లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ అధినేత, విద్యారత్న లయన్ ట్రస్మా గౌరవ సలహాదారు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఎస్టీ కార్పోరేషన్ రుణాలను మంజూరు చేయాలి: గిరిజన సమాఖ్య డిమాండ్

**ఖమ్మం నగరం, నవభూమి,సెప్టెంబర్21:** పెండింగ్ లో ఉన్న ఎస్టీ కార్పోరేషన్ రుణాలను తక్షణమే మంజూరు చేయాలని, ప్రైవేటు రంగంలోను గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి డిమాండ్ చేశాడు. తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మంజిల్లా సమితి సమావేశం బాబోత్ భరత్ అధ్యక్షతన శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. ఈ సమావేశంలో అజ్మీర రామ్మూర్తి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఖర్చు చేయాలని ఇతర రంగాలకు కేటాయించడం సరికాదన్నారు. గిరిజనులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించాలని, విద్య, భూ, ఉపాధి హక్కులను కల్పించడంలో పాలక వర్గాలు విఫలమవుతున్నాయన్నారు. సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా మాట్లాడుతూ దేశంలో ఏదో ఒక మూల గిరిజనులపై ఇంకా దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆయన ఆరోపించారు. మతోన్మాదుల వల్ల ప్రమాదం పొంచి ఉందని గిరిజన సమాఖ్య కార్యకర్తలు చైతన్యవంతులై సంఘాన్ని ఐలోపేతం చేయడంతోపాటు హక్కుల కోసం పోరాడాలని మహ్మద్ మౌలాగా పిలుపునిచ్చారు.

# సుభాష్ నగర్‌లో అభివృద్ధి పనులకు నిధులు ఇప్పిస్తా

### కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 21(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ వాసులు వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ వాసులు అభివృద్ధి నిధుల కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చి విన్నవించగా సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కరణ్, యుసుఫ్, చంద్రశేఖర్ రావు, శ్రీనివాస్ రావు, రాజశేఖర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే నిర్వహించాలి





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21: (నవభూమి ప్రతినిధి)** అసెంబ్లీ నియాజకవర్గంలో ఈరోజు సాయంత్రం మధ్యాహ్నం 3.30 గంటలకు అందరు AEROs , BLO సూపర్‌వైజరీ అధికారులతో సమావేశం హాలులో, సర్కిల్ 25 కుతుబుల్లాపూర్ కార్యాలయంలో, అబ్దుల్ హమీద్. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ సమావేశం నిర్వహించడం జరిగినది. Special Summary Revision -2025 (SSR-2025) లో బాగంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి సర్వే (house to house survey) గురించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. సర్వేలో బాగంగా తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ సమావేశం అందరు AEROs% eT %BLO సూపర్‌వైజరీ అధికారులు పాల్గొన్నారు .

# స్వేచ్ఛా ప్రతిజ్ఞ, చెట్టులు నాటార్

**కుత్బుల్లాపూర్–నవభూమి:** స్వచ్ఛతా హై సేవా 2024లో భాగంగా ఎన్టీఆర్ పార్క్ ప్రగతి నగర్‌లో స్వచ్ఛతా ప్రతిజ్ఞ, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మేడమ్, కార్పొరేటర్, మున్సిపల్ సిబ్బంది, సభ్యులు పౌరులు పాల్గొన్నారు.





# పరిశ్రమల నుంచి వెలుబడుతున్న వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తండా వాసులు

### పత్తాలేని పిసిబీ అధికారులు

### ఓ వైపు కళ్లు మంటలు- ఘాటైనా వాసనలతో ఊపిరి ఆడక అల్లాడి పోతున్నా జనం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21(నవభూమి ప్రతినిధి)** ర.సాయన పరిశ్రమల యాజమాన్యాలు సాయంత్రం కాగానే వాయుకాలుష్యం వదులుతుండడంతో దుండిగల్ తండా వాసులు అల్లాడిపోతున్నారు .ఓ ప్రక్క కండ్ల మంటలు మరో పక్క ఘటైనా వాసనాతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్న పీసీబీ అధికారులు నిద్రపోతున్నారు. ఇప్పుడిప్పుడే కొత్తగా అపార్ట్మెంట్లు విల్లాలు ఈ ప్రాంతంలో భారీగా వెలుస్తున్నాయి ఇళ్లు కొనుకున్నే ప్రజలు వారి కుటుంబాల పరిస్థితి ఏమిటి ఇప్పటికి ఇక్కడి తాండలలో ఎప్పుడు రాని రోగాలతో తీవ్ర శ్వాసకొస వ్యాధులకు చాలా మంది మహిళాలు ప్రజలు చనిపోతున్నారు కొందరు చనిపోతుండడంతో ఆందోళన చెందుతున్నారు.కాజీపల్లి గడ్డ పోతారం పరిశ్రమల దాటికి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రాంకీ పరిశ్రమలో ఏర్పాటు చేసిన పవర్ ప్లాంట్ పొగ తో ఊపిరి ఆడలేని పరిస్థితిలో గాటైనా వాసనలు వెదజల్లుతు భయబ్రాంతులకు గురి చేస్తుంది ఎలా ఇక్కడి ప్రజల పరిస్థితి ఎలా బ్రతికేది సుమారు 5 కిలోమీటర్లు ఈ పరిశ్రమల బాధితులు ఉన్నారు పీసీబీ అధికారులు ఉన్నారా లేదా అంటున్నారు ప్రజలు వీటికి బలి కావాలా ప్రభుత్వం పట్టించు కోని ప్రజలప్రాణాలనుకాపాడాలనీ తండాలో నివసిస్తున్న ప్రజలు కోరారు.











# కాలనీలో చెత్త తొలగింపు

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 21:( నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ పరిధిలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా దొమ్మర పోచంపల్లి వార్డ్ నందు గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ గుర్తించి వాటిని తొలగించటం, అదేవిధంగా అన్ని వార్డులలో ఓపెన్ ప్లేస్ లలో ప్లాస్టిక్ చెత్త లేకుండా శుభ్రపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామచందర్ వార్డు జవాన్ నరసింహ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు









# కార్మిక, ఉపాధి శాఖ అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 21, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ గా మారుస్తున్న నేపథ్యంలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని సూచించిన సీఎం. ప్రస్తుత ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా సిలబస్ ను అప్ గ్రేడ్ చేయాలన్న సీఎం. సిలబస్ మార్పుకు కమిటీని నియమించి నిపుణుల సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశం. అవసరమైతే స్కిల్ యూనివర్సిటీ సహకారం తీసుకోవాలన్న సీఎం. పాలిటెక్నిక్ కళాశాలల్లో కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్న సీఎం. ఐటీఐలు లేని అసెంబ్లీ నియోజకవర్గాలను గుర్తించి రిపోర్ట్ సమర్పించాలని అధికారులకు ఆదేశం. 100 నియోజకవర్గాల్లో ఐటీఐ/ఏటీసీలు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశం. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ/ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ఆదేశం.

# బిజెపి సభ్యత్వ నమోదును లక్ష్యానికి మించి చేయాలి







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 ( నవభూమి ప్రతినిధి)** బిజెపి రాష్ట్ర శాఖ ఆదేశానుసారం ఈరోజు కుత్బుల్లాపూర్ అసెంబ్లీలోని 131 డివిజన్లో జిల్లా మెంబర్షిప్ సభ్యత్వ ప్రముఖ్ బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, సెన్సార్ బోర్డు మెంబర్ నట్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో 481,482,461, 463,465,466,467,469,,471,472 బూతులలోని ఇంటింటికి వెళ్లి సభ్యుత నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్ హాజరై బిజెపి నాయకులకు సభ్యత్వ నమోదు ప్రతి బూతుకు 200 మందికి తగ్గకుండా మెంబర్షిప్లు చేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు కె రాజేశ్వరరావు ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ వర్మ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు అలివేలు బిజెపి సీనియర్ నాయకులు రవి యాదవ్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి ఏర్పుల శ్రీధర్ నారాయణస్వామి ప్రతాప్ రెడ్డి హరికృష్ణ బాలాజీ వెంకటేష్ సిద్ధి రాములు ఎస్ సుజాత లావణ్య దేవి బూత్ అధ్యక్షులు కోఆర్డినేటర్స్ బిజెపి నాయకులు పాల్గొన్నారు

# డ్రగ్ పట్టివేత: ముగ్గురు నిందితుల అరెస్టు



**కుత్బుల్లాపూరు, సెప్టెంబర్ 21 ( నవభూమి ప్రతినిధి) :** బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధత రెండు గ్రాముల ఎం డిఎం డ్రగ్ ను పోలీసులు స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పేట్ బషీరాబాద్ పోలీసులు. పేట్ బషీరాబాద్ పోలీసులు పరిధి కొంపల్లి లో తనిఖీలు చేయగా కారు TS08JX 1007 గల దానిలో ముగ్గురు వ్యక్తులు రెండు గ్రాముల MDMA డ్రగ్ ను విక్రయించే ప్రయత్నం చేస్తుండగా నిందుతులు మేడ్చల్ కు చెందిన శరణ్ రెడ్డి,, వనస్థలి పురం ప్రవీణ్ కుమార్,,,బాచుపల్లి కి శివ శంకర్ రెడ్డి అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన పేట్ బషీరాబాద్ పోలీసులు





# అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలి

■ సీఐటీయు ఆధ్వర్యంలో ఐసిడిఎస్‌డి డబ్ల్యూఓకు వినతి పత్రం



**పాల్వంచ సెప్టెంబర్ 21నవభూమి ప్రతినిధి:** అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు మానుకోవాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ వెంకటమ్మ జి పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం డి డబ్ల్యు ఓ విజేత కు వినతి పత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్జాతండా లోని మూడవ తరగతి పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో మార్పులు చేస్తామని, అంగన్వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్ గా మారుస్తామని, మూడవ తరగతి వరకు అంగన్వాడీ కేంద్రాలలో విద్యాబోధన ఉంటుందని, ప్రతి సెంటర్ కు ఒక టీచర్ ను నియమిస్తామని 2024 జులై 19న హైదరాబాదు సచివాలయంలో విద్యావేత్తలు, విశ్రాంతి అధికారులతో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటించారని, ఈ నిర్ణయం ఐసిడిఎస్ కు నష్టమని, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఉపాధి ప్రశ్నార్థకమవుతుందని, ఇది నూతన జాతీయ విద్యా విధానం చట్టం అమల్లో భాగమని ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని జూలై 21న యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ద్వారా తెలియజేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ అంటే కేవలం విద్య మాత్రమే అని భావించడం సరికాదని అన్నారు. ఐసిడిఎస్ అంటే మాతా శిశు మరణాలను, పోషకాహార లోపాన్ని తగ్గించడం, స్కూలు మానివేసే పిల్లల సంఖ్యను తగ్గించడం లక్ష్యమని గుర్తు చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని ప్రైవేటీకరణ చేస్తూ 2020లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలు లకు నష్టం కలిగించే ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవో నెంబర్ 10 ప్రకారం టీచర్ కు రెండు లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు మరియ, అనుసుర్య, రాంబాయి, కృష్ణవేణి, బాలమ్మ, లక్ష్మీ, పద్మ, సావిత్రి, లావణ్య పాల్గొన్నారు

# ప్రాణనష్టం జరగక ముందు మా సమస్యను పరిష్కరించండి

■ వివక్షత చూపిస్తున్న అధికారులు





**బూర్గంపాడు సెప్టెంబర్ 21 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో జ్యోతిరావు పూలె కాలనీలో ఊరు పుట్టక ముందు నుండి అదే ప్రదేశంలో నివాసం ఉంటున్న పేద ప్రజలు (దళితులు) వారి పరిస్థితి ఎవరికి చెప్పిన ఉపయోగం లేకుండా పోతుంది. 11 కేవీ కరెంటు వైర్లు నివాసం ఉంటున్నా ఇంటి పైన వేళాడతున్నాయి. ఏ క్షణం ఏమి జరిగిద్దో అని భయాందోళనలో ఉంటూ బ్రతుకుతున్నారు ఎన్నో సార్లు అధికారులకు, నాయకులకు చెప్పి వారి దగ్గరకు వెళ్లి చెప్పులు అరిగిపోయాలా తిప్పించుకున్నారు కానీ ఫలితం సూన్యం ఎందుకు ఇలా జరుగుతుంది దళితులమనా చిన్న చూపు ఏ బడా బాబు ఇంటిమీద 11కేవీ కరెంటు వైర్లు ఉన్నాయో ఈ నాయకులు, అధికారులు చూపించాలి, చెప్పాలి అధికారం, డబ్బులు ఉంటేనే పనులు జరిగేవి ఇకనైనా సమస్య పరిష్కార మార్గంలో చూపించాలని ప్రజలు కోరుతున్నారు ప్రతీ సమస్యకు మార్గం ఉంటది కానీ విచిత్రం ఏమిటి అంటే ఇక్కడ అధికారులు మాత్రం డబ్బులు ఉంటే చాలు అది



ఎంత కష్టం ఐయినా సాధ్యం కాకపోయినా ఇట్టే రాత్రికి రాత్రే పనులు జరుగుతాయి ప్రజలు కట్టే పన్నులు రూపంలో జీతాలు తీసుకుకుంటున్న అధికారులు ఆ ప్రజలలో పేద వాడుకూడా ఉన్నాడు అనే విషయం మర్చిపోవద్దు. కరెంట్ బిల్లు కట్టకపోతే కరెంట్ కట్ చేస్తామని ఇంటికి వచ్చి ఇబ్బందులు పెట్టే ఈ అధికారులు మా ప్రాణాలు అరిచేతులో పెట్టుకొని బ్రతుకుతున్నాం మమ్మల్ని కాపాడండి అని మోరపెట్టిన దయచేపించడం లేదు పేద వాని ప్రాణాలు అంటే అంత నిర్లక్ష్యం ఉండకూడదు.

అయ్యా ఎమ్మెల్యే గారు మీరు గెలిచారు. మమ్మల్ని మరిచారు. మాకు అధికారం లేదు డబ్బు లేదు ఎవరు మమ్మల్ని పట్టించుకోవడం లేదు. ఈ పేదవారిని పట్టించుకోండి, మమ్మల్ని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడండి అయ్యా:

దార రమణ జ్యోతిరావు పోలే కాలనీ ఎంపీ బంజర్. అయ్యా కలెక్టర్ సారు మా ప్రాణాలను కాపాడండి ఎంతోమంది మా కాలనీకి అధికారులు నాయకులు వచ్చి మా సమస్యను విని పెడచెవిన పెట్టారు. దండాలు పెట్టి బ్రతిమలాడిన చూద్దాలే అంటున్నారు. సార్ మీరైనా మా సమస్యకు పరిష్కారం చూపించి ఇండ్లపైన ఉన్న 11 కెవి కరెంట్ వైర్ ను తొలగించండి

# మొక్కలు నాటండి..పర్యావరణాన్ని రక్షించండి..

■ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

■ పిల్లి రవివర్మ, పుట్టి శ్రీనివాస్

**బూర్గంపాడు సెప్టెంబర్ 21 నవభూమి:** బూర్గంపహాడ్ మండల పరిధిలో కృష్ణసాగర్ పంచాయతీ లో మొక్కలు నాటారు. ఈ అనంత విశ్వంలో జీవం మనుగడ సాధించిన ఏకైక ప్రదేశం మనభూమి విశ్వంలో భూమి తను పుట్టడంతో పాటు అనేక జీవరాసులకు పుట్టుకనిచ్చింది ఇలా మనకు పుట్టుకనిచ్చిన భూమినే మన చేష్టల ద్వారా పుట్టగతులు లేకుండా చేస్తున్నాం అభివృద్ధి పేరుతో మానవాళి అవసర నిమిత్తం నీటి ప్రాజెక్టులు, రోడ్డు విస్తరణ, పరిశ్రమల స్థాపన ఇలా అనేకం చేస్తూ వీటికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగిస్తున్నాం దీనివల్ల పర్యావరణ ముప్పు కాలుష్య రూపంలోలి ప్రపంచాన్ని మింగేస్తుంది పర్యావరణముప్పు అనే పదం పలకడానికి చిన్నగా ఉన్న దీని యొక్క వినాశనం ఊహించనిది అని వ్యాఖ్యానించారు. జాతీయ మాల మహానాడు బుర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పుట్టి శ్రీనివాసరావు కృష్ణ సాగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవరణ చుట్టుప్రక్కల మొక్కలు నాటే కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి సహకారంతో మొక్కలు నాటారు. మొక్కలే మానవునికి జీవనాధారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ దివ్య, పంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

